BHARATH SAMACHAR DIGITAL

16, సెప్టెంబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

పాలజ్ కర్ర గణపతి దర్శనానికి ప్రత్యేక బస్సులు



భారత్ సమాచార్, నిర్మల్ జిల్లా: నిర్మల్ నుంచి పాలజ్‌లోని కర్ర గణపతి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ నిర్మల్ డిపో మేనేజర్ కే. పండరి తెలిపారు. నిర్మల్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బస్సుల ఏర్పాట్లను వెల్లడించారు.

నిర్మల్ నుంచి పాలజ్‌కు ప్రయాణించే భక్తులకు పెద్దలకు రూ.140, పిల్లలకు రూ.90 చార్జీ ఉంటుందని ఆయన తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందని పేర్కొన్నారు.

కర్ర గణపతి దర్శనానికి వెళ్లే భక్తులు ఆర్టీసీ కల్పిస్తున్న ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

మరిన్ని వివరాల కోసం నిర్మల్ బస్టాండ్‌లోని స్టేషన్ మేనేజర్‌ను 7382842265 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

© 2026 Bharath Samachar